RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 278 పేజీలు - 08 బుధవారం 02 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక




## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 01:** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు

మిగతా2లో...

## కొండా వ్యవహారంపై పంచాయితీ

- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- దాదాపు గంట పాటు జరిగిన సమావేశం
- మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై రిపోర్ట్




## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01:** భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో

మిగతా2లో...

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

- రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01:** 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్–400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించి నట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్–400..

మిగతా2లో...

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

- సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు




## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

### అధికారులు, గణేశ్ ఉత్సవ సమితితో మంత్రి సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 01:** సెప్టెం బర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సన్నాహక సమావేశం జరిగింది. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని

మిగతా2లో...

## ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

- ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదు
- ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ నివేదికపై బండి



**తొలి అక్షరం/కరీంనగర్,సెప్టెంబర్ 01 :** ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై దుష్ప్రచారాలు తగవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై బండి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించు కోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్

మిగతా2లో...


## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

- 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన
- నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ




## మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

### మత్స్యకారులతో చంద్రబాబు మాటామంతీ



**తొలి అక్షరం/నర్సాపురం,సెప్టెంబర్ 01 :** పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్యమంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమని స్వామి

మిగతా2లో...

# కొండా వ్యవహారంపై పంచాయితీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. మంగళవారం నాడిక్కడ లోధి రోడ్ లోని కేసీ వేణు గోపాల్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. దాదాపు గంటసేపు పార్టీ, పాలనా అంశాలపై చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ, శాఖల మార్పు, మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం చైర్మెన్ జీ చిన్నారెడ్డిల తీరుపై క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు మరికొందరు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్న తీరు, దానివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న రాజకీయ నష్టం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానం ఫోకస్ చేయాలనీ సీఎం కోరినట్టు తెలిసింది. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దీనిపై లోతైన విచారణ జరిపిన తర్వాతే... నివేదికను అధిష్టా నంకు అందజేసినట్లు వివరించారు. మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి రిపోర్ట్ అందజేశారు. ఆయా శాఖల వారీగా పనితీరు వివరాలు, మంత్రుల వ్యవహారం, పార్టీలో మంత్రి పదవులు ఆసిస్తున్న నేతల పేర్లను ప్రస్తా వించినట్లు తెలిసింది. వీటితో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చ జరిగింది. సుదీర్ఘ కాలంగా పార్టీ వెన్నంటే ఉన్న సీనియర్లు, యువ నేతలకు అవకాశం కల్పిం చాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే సందర్భంలో వెయ్యి రోజుల పాలన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కార్య క్రమాలను తెలియజేశారు.

**నేడు కేసీతో మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ భేటి**

పార్టీ లైన్ దాటుతున్న నేతలకు చెక్ పెట్టేలా నేడు అధిష్టానం కీలక సమావేశం నిర్వహించనుంది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో ఏఐసీసీ హెడ్ ఆఫీసులో బుధవారం ఈ భేటి జరగనుంది. ఇందులో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు హాజరుకానున్నారు. ఈ భేటిలో కీలకంగా మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిల అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన తీరుపై రాష్ట్ర వ్యాప్త సంబురాలు, క్షేత్రస్థా యిలో పార్టీని మరింత బలోపేతం వ్యవ హారాలపై చర్చించనున్నారు. పార్టీ చీఫ్ ఖర్గేతోనూ పీసీసీ చీఫ్ భేటి కానున్నారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు.

ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళ్ళాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు.

కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకు న్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి,

వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01:** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

# రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

● దుర్మార్గ చర్యగా అభివర్ణించిన మంత్రి జూపల్లి



**తొలి అక్షరం/నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్య అని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మత రాజకీయాలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన సోనియాగాంధీ కుటుంబం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా ఈరోజు (మంగళవారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్ది హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

## యథావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ప్రశాంతంగా గణెళిశ్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణెళిశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణెళిశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.

మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గ్టటెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణెళిశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## మత్స్యకారుల కుటుంబాలకు పించను పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణిం చారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# ఐఅండ్ పీఆర్ జేడీ జగన్‌కు అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి

- అభినందనలు తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:** రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జాయింట్ డైరెక్టర్ డి ఎస్. జగన్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ (ఐఅండ్ పీఆర్ కార్యాలయం) లో జగన్ ను కలిసి పూలబోకే అందజేసి అభినందనలు తెలియజేశారు. సోమయ్య తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.పాండురంగారావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా నాయకులు నంబి పర్వతాలు, గోవింద్ నాయక్, ఎం. రవికుమార్ తదితరులు నూతన అడిషనల్ డైరెక్టర్ జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాచార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన డిఎస్ జగన్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఈ సందర్భంగా జగన్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి.. కాంగ్రెస్ గూండాగిరికి ఇదేనా నిదర్శనం?

- “ఖబడ్దార్ కాంగ్రెస్ గూండాల్లారా.. బీజేపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదు”
- షాగ చంద్రశేఖర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 1:** బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడటం కాంగ్రెస్ నాయకుల అహంకారానికి, అరాచక రాజకీయాలకు పరాకాష్ట అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు షాగ చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు దిగడం కాంగ్రెస్ నాయకుల చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు.“అధికారం ఉందని విర్రవీగొద్దు.. అధికారం శాశ్వతం కాదు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి” అని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీల మాదిరిగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయంగా సమాధానం చెప్పలేక భౌతిక దాడులకు దిగుతున్నారంటే కాంగ్రెస్ ఎంతటి భయాందోళనలో ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.“ఇది మీకు హెచ్చరిక కాదు.. తుది హెచ్చరిక. బీజేపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ప్రతి దాడికి ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా సమాధానం చెబుతాం. ఖబడ్దార్ కాంగ్రెస్ గూండాల్లారా.. బీజేపీని బెదిరించాలని చూస్తే మీకే ఎదురుదెబ్బ తప్పదు” అని సాగ చంద్రశేఖర్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో దాడులు, బెదిరింపులకు స్థానం లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ గూండా రాజకీయాలకు స్వస్తి చెప్పకపోతే ప్రజలే వారికి రాజకీయ సమాధి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరని, ఎన్ని బెదిరింపులు, దాడులు జరిగినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని సాగ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రూ.14 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- పెండింగ్ ఫీజులతో విద్యార్థుల చదువులకు ఆటంకం.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం






**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని దళిత విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల శాంతికుమార్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ మరియు దళిత విద్యార్థి పోరాట సమితి సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ పట్టణ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దళిత విద్యార్థి పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి.ఆర్. సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల శాంతికుమార్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలల్లో అవమానాలు, ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజు బకాయిలు పేరుకుపోవడం వల్ల అనేక మంది విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని, విద్యకు దూరమై విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని అన్నారు. ఈ సమస్య ప్రభావం లక్షలాది విద్యార్థులతో పాటు వారి కుటుంబాలపై పడుతోందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి, పెండింగ్‌లో ఉన్న రూ.14 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించి విద్యార్థులు ఎటువంటి ఆటంకాలు లేకుండా తమ విద్యను కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత విద్యార్థి పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు జలంధర్, సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా నాయకులు చెక్క కిరణ్ ముదిరాజ్, జోగు నర్సింగ్, యంజాల శ్రీకాంత్, చెక్క సాయికుమార్, భట్టు సాయి, బోయ కుమార్, జోగు స్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు 1,000 రోజుల విజయవంతమైన ప్రస్థానం

**ఆరు గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**పబ్బు రాజు గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్**



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పబ్బు రాజు గౌడ్ అన్నారు.ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, అర్హులైన రైతు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల కోసం అల్పాహార పథకం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన వారికి సన్నబియ్యం పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.**“ప్రచారానికి కాదు.. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం”** గత ప్రభుత్వాల హయాంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ, పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పబ్బు రాజు గౌడ్ పేర్కొన్నారు. మహిళలకు ఆత్మవిశ్వాసం, రైతులకు భరోసా, పేదలకు సొంత ఇల్లు, విద్యార్థులకు మెరుగైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పబ్బు రాజు గౌడ్ పిలుపునిచ్చారు.

# 1000 రోజుల పాలనలో హామీలన్నీ హాంఫట్!

**6 గ్యారంటీలు 420 హామీలు ఎక్కడ? ప్రజలకు లెక్క చెప్పాలి**

**మునుగోడులో సెప్టెంబర్ 2న మహాధర్నా.. చౌటుప్పల్ మండలం నుండి భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపు**



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మునుగోడు అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. “హామీలు కాగితాలపై కాదు.. ప్రజల జీవితాల్లో కనిపించాలి. 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రజలకు స్పష్టమైన లెక్క చెప్పాలి” అని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజల గొంతును అణచివేయడం ఎవరి తరం కాదని అన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.“హామీలు ఇచ్చి మోసం చేయొద్దు.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు!”“గ్యారంటీలు కాగితాలపై కాదు.. ప్రజల జీవితాల్లో అమలు చేయాలి!”“420 హామీలు ప్రజల హక్కులు.. అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత!”ఈ మహాధర్నాకు ప్రజలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# రోటవేటర్ రక్కసి.. లారీ డ్రైవర్ దుర్మరణం

**కేసుపల్లిలో విషాదం.. రెండు రోజుల క్రితమే ఇంటికొచ్చి మృత్యువాత**

**వ్యవసాయ పనుల్లో అప్రమత్తతే ప్రాణ రక్షణ.. ఘటనపై పోలీసుల విచారణ**



**తొలి అక్షరం/ ఏన్కూర్ సెప్టెంబర్ 1:** వ్యవసాయ పనుల్లో ఉపయోగించే రోటవేటర్ ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వ్యవసాయ పనులు జరుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రోటవేటర్‌లో పడి లారీ డ్రైవర్ ఎనుముల గోపి (33), తండ్రి గురువయ్య మృతిచెందిన విషాద ఘటన కేసుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చిన గోపి అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.స్థానికుల వివరాల ప్రకారం.. గోపి వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం బయట ప్రాంతంలో ఉంటున్న ఆయన రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో వ్యవసాయ పనులకు సంబంధించిన సమయంలో రోటవేటర్ వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. అనుకోకుండా ప్రమాదవశాత్తు రోటవేటర్‌లో పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదాన్ని గుర్తించిన ట్రాక్టర్ డ్రైవర్, రైతు వెంటనే కేసుపల్లి గ్రామ సర్పంచ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. కొద్దిసేపటికే గోపి కుటుంబ సభ్యులకు ప్రమాద సమాచారం తెలియడంతో వారు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. అప్పటికే గోపి మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.పని నిమిత్తం బయట ప్రాంతంలో ఉంటూ రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చిన గోపి.. ఇంతలోనే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. తమకు అండగా ఉంటాడనుకున్న వ్యక్తి అకస్మాత్తుగా మృతిచెందడంతో బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కలచివేశాయి.గోపి మృతి విషయం గ్రామంలో తెలియడంతో కేసుపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం ఎలా జరిగింది? రోటవేటర్ వద్దకు గోపి ఏ పరిస్థితుల్లో వెళ్లాడు? అనే విషయాలపై స్థానికులు చర్చించుకున్నారు. వ్యవసాయ యంత్రాలను వినియోగించే సమయంలో ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు రైతులు, కూలీలు మరింత అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులు సూచిస్తున్నారు.పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించినట్లు తెలిసింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఘటన జరిగిన తీరుపై వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించే ప్రక్రియపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. పోలీసుల విచారణ పూర్తయిన అనంతరం ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన సర్పంచ్.

- అప్పలరావుపేట్ సర్పంచ్ ఊడుగుల అశోక్ గౌడ్

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అప్పలరావు పేట గ్రామంలో నూతన ట్రాన్స్ఫర్మర్లను గ్రామ సర్పంచ్ ఊడుగుల.అశోక్ ప్రారంభించారు.అధిక లోడ్ వల్ల తరచూ ట్రాన్స్ఫర్మలో సాంకేతిక ఇబ్బందులు రావడం వల్ల రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.రైతుల సమస్యలను తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రెండు ట్రాన్స్ఫర్మర్లను ప్రారంభించారు.సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాలి.బిక్షం,జూనియర్ లైన్మెన్ నరేష్, మాజీ ఎంపీటీసీ మచ్చ.వీరన్న,రాగం.రాజేందర్, కర్ణాకర్,అశోక్, రవి,రమేష్,రాజు,లక్ష్మణ్, కొమురయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ ప్రజల సహనాన్ని పరీక్షించొద్దు

**జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి.. ముందుగా అండర్‌పాస్‌లు, అనుసంధాన రహదారులు ఏర్పాటు చేయాలి**

**లేకపోతే కాంగ్రెస్ కార్యాలయం ముందు భారీ ధర్నా బీసీవై పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక**




Dr. Chilakala Srinivas Yadav
BCY Party Telangana PAC Member

**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 1:** చౌటుప్పల్ పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీవై పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారికి ఇరువైపులా నివసించే ప్రజలకు ముందుగా అండర్‌పాస్‌లు, సేవా రహదారులు, అనుసంధాన రహదారులు ఏర్పాటు చేయకుండా పనులు కొనసాగించడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు.వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ము, రద్దీ, మార్గాల మూసివేతతో చిన్న వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలిపారు. నిర్మాణ సంస్థకు ఉన్న సమస్యల భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం సరికాదన్నారు. పనులు పూర్తయ్యే గడువును అధికారులు స్పష్టంగా ప్రకటించి, తక్షణమే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనసభ్యులు కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులతో వెంటనే సమావేశం నిర్వహించి పరిష్కారం చూపాలని కోరారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించకుండా రహదారి నిర్మాణం కొనసాగిస్తే చౌటుప్పల్ ప్రజల సహనాన్ని పరీక్షించినట్లేనని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి అండర్‌పాస్‌లు, సేవా రహదారులు, అనుసంధాన రహదారులు ఏర్పాటు చేయకపోతే చౌటుప్పల్ జాతీయ రహదారిపై ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ప్రజల తరపున పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఎం.డి. జావేద్, ప్రధాన కార్యదర్శి సర్వైల్ శ్రీనివాస్, అదేపు బిక్షపతి, మారుతి వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలంటూ జోస్యం చెప్పిన బిఆర్ఎస్ నేతలకు వెయ్యి రోజులతో జవాబు.

**- బీఆర్ఎస్ నేతల రాజకీయ లెక్కలకు కాలమే నిర్ణయిస్తుంది టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి**






**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండదు" అంటూ గతంలో జోస్యం చెప్పిన బీఆర్ఎస్ నేతల మాటలకు వెయ్యి రోజుల ప్రజాపాలన సమాధానంగా నిలిచిందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని లెక్కలు వేసిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌ల రాజకీయ అంచనాలు ఎక్కడ తారుమారయ్యాయో ఆలోచించుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. మూడు నెలలు కాదు.. వెయ్యి రోజులు పూర్తయ్యాయి. ఇంకా 825 రోజులు ప్రజల తీర్పుతో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అధికారంలోకి రాకముందు ఒక లెక్క అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లెక్క.. ప్రజల మధ్య నిలబడాల్సిన సమయంలో ఇంకో లెక్క అంటూ బీఆర్ఎస్ నేతల తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఎప్పుడు కూలుతుందా అని ఎదురుచూడటం మానేసి.. ప్రజలు ఎందుకు బీఆర్ఎస్‌ను తిరస్కరించారో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు సమాధానం చెప్పేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని టిపిసిసి సభ్యులు సొంత రెడ్డి రంజిత్‌రెడ్డి సవాల్ విసిరారు.

# ఘనంగా జీవిత బీమా సంస్థ 70వ వార్షికోత్సవ వేడుకలు

**విశ్వాసం, ఆర్థిక భద్రతకు జీవిత బీమా సంస్థ ప్రతీక యర్రం విజయ్‌కుమార్**





**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 1:** చౌటుప్పల్: భారతీయ జీవిత బీమా సంస్థ 70వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సౌత్ జోనల్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రధాన కార్యాలయాల పరిధిలో జోనల్ మేనేజర్ శ్రవణ్ రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, వాసవి నిర్మాణ సంస్థ అధ్యక్షుడు, నిర్వహణ సంచాలకులు యర్రం విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన ప్రాంతీయ నిర్వాహకులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థతో పాలసీదారుడిగా అనుబంధం ఉన్న యర్రం విజయ్‌కుమార్ మాట్లాడుతూ, త్వరలోనే శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే స్థాయికి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, విక్రయ ప్రతినిధులు, అభివృద్ధి అధికారులు, బీమా ప్రతినిధులను అభినందించారు. విశ్వాసం, భరోసా, ఆర్థిక భద్రతకు జీవిత బీమా సంస్థ ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు, విద్య, ఉన్నత విద్య, వివాహం, కుటుంబ ఆర్థిక భద్రతతో పాటు పదవీ విరమణ అనంతర జీవితానికి కూడా జీవిత బీమా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. 70వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా విస్తృత సేవలు అందిస్తున్న సంస్థను అభినందిస్తూ, తమ కష్టార్జిత సంపాదనను పొదుపుగా పెట్టి జీవిత బీమా సంస్థపై విశ్వాసం ఉంచుతున్న కోట్లాది మంది పాలసీదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌటికే విఠల్ మాట్లాడుతూ జీవిత బీమా సంస్థకు నిజమైన బలం, అసలైన ముఖచిత్రం బీమా ప్రతినిధులేనని అన్నారు. బీమా ప్రతినిధులు సంతృప్తిగా, ఉత్సాహంగా పనిచేసినప్పుడే సంస్థ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.


# అరుణావర్ణమైన ఢిల్లీ: ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారీగా తరలిన సిపిఐ శ్రేణులు

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:** బస్లావ్ జరూరీ హై పేరుతో సిపిఐ మంగళవారం నిర్వహించిన బహిరంగ సభతో ఢిల్లీ అరుణవర్ణాన్ని -సంతరించుకుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ కార్యకర్తలు తరలి రాగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో -సిపిఐ కార్యకర్తలు బహిరంగ సభకు హాజరయ్యారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి హాజరైన కార్యకర్తలు ఢిల్లీలో వేరువేరుగా ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రదర్శనకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి లు నేతృత్వం వహించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రదర్శనకు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నేతృత్వం వహించారు. రాంలీల మైదానం ఉదయం 10గంటలకే నిండిపోయింది. సభకు ఆశించిన దాని కంటే అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడం ముఖ్యంగా యువత, మహిళలు ఎక్కువగా తరలి రావడంతో సిపిఐ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు ఈ బహిరంగ సభ అద్దంపట్టిందని ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వాన్ని మార్చడానికి సిపిఐ పూరించిన సమర శంఖారావం విజయవంతమైందని, రానున్న కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలను నిర్మించనున్నట్లు హేమంతరావు తెలిపారు.

# ఎకనామిక్ నేషనల్ కోఆర్డినేటర్‌గా విఠల్ నియామకం

**- ఆర్థిక అహింస, శాంతియుత ఆర్థికాభివృద్ధి సేవల కోసం గుర్తింపు**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:** ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ (నేషనల్ కౌన్సిల్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన విఠల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డా. సౌరవ్ అగర్వాల్ 24 ఆగస్టు 2026న నియామక పత్రాన్ని జారీ చేశారు. ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక బహుముఖ, లాభాపేక్షలేని, , స్వతంత్ర సంస్థ అని విఠల్ పేర్కొన్నారు ఆర్థిక సోదరభావం ఆర్థిక అహింసను ప్రోత్సహించేందుకు పనిచేస్తుందని, దానికి కట్టుబడి పని చేయాలని విఠల్ పేర్కొన్నారు. ఆర్థిక, ప్రజా విధానాలు, వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ, విధాన చర్చలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, ప్రభుత్వ సంబంధాలు తదితర రంగాల్లో నిపుణుల బృందంతో సంస్థ పనిచేస్తున్నట్లు వివరించారు. విటల్ నీ గౌరవ ప్రాతిపదికన ప్రారంభంగా ఒక సంవత్సరం కాలానికి, తక్షణ ప్రభావంతో లేదా తదుపరి నిర్ణయం తీసుకునే వరకు నేషనల్ కోఆర్డినేటర్‌గా ఆహ్వానిస్తున్నట్లు ఎకానమిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది. సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా శాంతియుత ఆర్థికాభివృద్ధి, సహజీవనం, సహనం, ఆర్థిక అహింస వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లడంలో విటల్ మార్గదర్శకత్వం, సూచనలు, సహకారం అందిస్తారని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. అలాగే ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలు, బహుళపాక్షిక సంస్థలు, వివిధ సంస్థలు, పౌర సమాజ సంస్థలు, వ్యక్తులతో ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున సమన్వయం చేస్తూ సంస్థ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతల్లో భాగస్వామ్యం కావాలని డాక్టర్ సౌరవ్ శర్మ పేర్కొన్నారు. ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేరును దుర్వినియోగం చేయకుండా, తప్పుడు ప్రాతినిధ్యం వహించకుండా, ఎలాంటి ఆర్థిక లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో సంస్థను భాగస్వామ్యం చేయకుండా న్యాయబద్ధమైన ప్రవర్తనను పాటిస్తానని విటల్ పేర్కొన్నారు. విటల్ నియామకంపై పలు ప్రజా సంఘాలు, ఆర్థిక నిపుణులు పలువురు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, కార్పొరేట్, సామాజిక సంస్థలతో సమన్వయం చేస్తూ ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లక్ష్యాల సాధనలో ఆయన కీలక పాత్ర పోషించాలని వారు కోరారు.



# తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపైన దాడి కి నిరసన సెగ

- **వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణ ప్రతాప్ రెడ్డి.**
- **నెక్కొండ బీజేపీ పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్ పటేల్.**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ సంఘ విద్రోహక శక్తుల కు వ్యతిరేకంగా నర్సంపేట లో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో నిరసన తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెక్కొండ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు మరియు అంబాల సుధీర్ కుమార్ గౌడ్, అడ్వకేట్, నర్సంపేట, నెక్కొండ మండల కేంద్రంలో ని బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:** ఈనెల 12 వ తారీఖున,నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై దాడిని ఖండించిన వలిగొండ ఓబీసీ సెల్

**తొలి అక్షరం :వలిగొండ సెప్టెంబర్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పై బిజెపి గుండాలు దాడి చేయడం బిజెపి నాయకత్వ పిరికిపంద చర్య తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మనుగడ కరువైనందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అందులో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక ప్రజా ఆదరణను కోల్పోయి ముఖ్యంగా 40 సంవత్సరాల తర్వాత భువనగిరి నియోజకవర్గం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక సంక్షేమ పథకాలను ముందుకు సాగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ను పగులగొట్టి కార్యాల సిబ్బందిపై దాడి చేయడం బిజెపి నాయకత్వ పిరికిపందుల చర్య. రానున్న రోజుల్లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని బిజెపి గుండాలకు తగిన గుణపాఠం చెబుతామని జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి. విలేకరుల సమావేశంలో హెచ్చరించారు



# ఈ నెల 4న డబ్ల్యూజేఐ విస్తృత స్థాయి సమావేశం

**• సభ్యత్వాల నమోదు, జర్నలిస్టుల సమస్యలపై చర్చ**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:** ఈ నెల 4న 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ తెలిపారు. ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా సంఘంలో చేరిన సభ్యుల నుండి అంగీకార పత్రాలను స్వీకరించడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కొత్తగా డబ్ల్యూజేఐలో చేరాలని భావిస్తున్న జర్నలిస్టులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డబ్ల్యూజేఐ దేశంలోని 16 రాష్ట్రాల్లో బలమైన సంఘంగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. ఇది జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం మరియు వృత్తి పరమైన గౌరవం కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే (దేశంలో మొదటిది) రెండో అతి పెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) కు అనుబంధంగా పని చేస్తున్న ఈ సంఘం, జర్నలిజంలో జాతీయ దృక్పదాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆనంద్ తెలిపారు.

# లీలా గార్డెన్స్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గి వెంకట్ రెడ్డి మనుమడు తంగిరాల రక్షిత్ రెడ్డి – సౌమ్య రెడ్డిల వివాహ వేడుక కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,సోసైటీ డైరెక్టర్ మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాలా వెంకట్ రెడ్డి,మువ్వా వెంకటేష్ రెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష బారాస బజాప నాయకులు ప్రజలను తప్పు ద్రవ పట్టిస్తున్నారని కుమ్మరి కుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏరుకొండ రమేష్ ఆరోపించారు మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులను మోసం చేసింది బారాస ప్రభుత్వమేనని వారి పట్ల ముసలి కన్నీరు కార్చడం సరికాదన్నారు ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు పీజు రియంబర్స్మెంట్ పథకం తెచ్చింది కాంగ్రెస్ అని అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులకు ఉపకార వేతనాలు రియంబర్స్మెంట్ చెల్లిస్తున్నామని గత ప్రభుత్వమే బకాయిలు చెల్లించలేదని గమనించారు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ వీప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కృషి చేస్తా అన్నారు ఆధునికమైన ఇందిరమ్మ ఇల్లులతోపాటు అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలతో అభివృద్ధి పథకం ముందుండి నడిపిస్తున్నారన్నారు

# మిర్యాలగూడలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన సంబురాలు

**• వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచేది ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్01:** మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని బి ఎల్ ఆర్ తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




# నూతన సీఐ ఫణిందర్‌కి ఘన సన్మానం

**- పంచాయతీరాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ ఘటిక అజయ్ కుమార్.**

**- నెక్కొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య.**

**- బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమ్ము రమేష్ యాదవ్.**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి నూతనంగా నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఫణిందర్ ని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నెక్కొండ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ , నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య , సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్ , మాజీ జెడ్పీటీసీ లావుద్య హరికిషన్ నాయక్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య , మాజీ వైస్ ఎంపీపీ దొనికేనా సారంగపాణి , మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచులు మాదాసు రవి , బల్ల వెంకన్న , మాజీ ఎంపీటీసీలు యాసం బాలకృష్ణ , బానోతు వ్యాగ్య నాయక్ , బానోతు లింగ్య నాయక్ , పట్టణ బీఆర్ఎస్ నాయకులు కారింగుల సురేష్ , ఐలయ్య , సొల్లేటి రవి , నవీన్ కుమార్ , బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పీడీఎస్ బియ్యం దందాపై ఉక్కుపాదం.. ముగ్గురు అరెస్ట్

**- 18 క్వింటాళ్ల బియ్యం , మినీ డిజిఎం స్వాధీనం - రూరల్ ఎస్సై లక్ష్మయ్య**

**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్ 01:** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశవనగర్, వెంకటాద్రిపాలెం గ్రామంలోని శ్రీ మారుతీ ట్రేడర్స్, శ్రీరామ బిన్నీ రైస్ మిల్ వద్ద అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేసి నిల్వ చేస్తున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు, మంగళవారం మధ్యాహ్నం సుమారు 12:00 గంటలకు తనిఖీ నిర్వహించగా, రైస్ మిల్ వద్ద ఏ -01 కుంచకూరి వెంకటేశ్వర్లు, ఏ -02 మేళ్లచెరువు వెంకటరమణ ఏ -03 షేక్ మదార్లు,అక్కడ అశోక్ లేయలాండ్ మినీ వెహికల్ టీ స్ 07 యుల్ 3085లో సుమారు 36 బస్తాల పిడిఎస్ బియ్యం, మొత్తం 18 క్వింటాళ్లు ఉన్నట్లు గుర్తించడం జరిగినది, తదుపరి పంచుల సమక్షంలో పిడిఎస్ బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగినది.ప్రాథమిక దర్యాప్తులో ఏ -01 కుంచకూరి వెంకటేశ్వర్లు చుట్టుపక్కల గ్రామాల్లోని తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, తన రైస్ మిల్లుకు తరలించి, పాలిష్ చేయించి, ఇతర బస్తాల్లో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమ లాభం పొందుతున్నట్లు గుర్తించబడింది. ఏ -02 గుమాస్తాగా పిడిఎస్ బియ్యం సేకరణ రవాణాలో సహకరిస్తుండగా, ఏ -03 డ్రైవర్‌గా వాహనం ద్వారా పిడిఎస్ బియ్యాన్ని రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.అదేవిధంగా, దర్యాప్తులో భాగంగా ఏ -02 ఏ -03 వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగినది ప్రభుత్వం పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) ద్వారా అందిస్తున్న బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపారు.




# రైతులకి కొత్త యాప్ ద్వారా ఫర్టిలైజర్స్ పంపిణీ

**వ్యవసాయ అధికారి భూక్య మహేందర్**

**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 01:** నెల్లికుదురు స్థానిక కేంద్రంలో రైతు వేదికలోనిన్న జరిగిన మండల ఫెర్టిలైజర్ డీలర్స్ మీటింగ్ లో ఈరోజు నుండి ఎరువుల పంపిణీలో నూతన విధానం అమలు కాబోతుందని,భూక్యా మహేందర్ మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు. ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతాయని చెప్పడం జరిగింది. రైతులకు ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా, సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ " అనే నూతన డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిింది. అని చెప్పారు.జిల్లాలో ఇప్పటివరకు అమలులో ఉన్న రాష్ట్ర ఎరువుల విక్రయాల యాప్ స్థానంలో కేంద్ర ఎఫ్ ఎఫ్ ఎస్, యాప్ ఈ రోజు ఉదయం నుంచి అమలు చేయడం జరుగుతుంది. ఇకపై జిల్లాలో ఎరువుల విక్రయాలు, పంపిణీ ప్రక్రియ ఎఫ్ ఎఫ్ ఎస్,యాప్ ద్వారా నిర్వహించబడుతుంది.ఈ విధానంలో రైతుల వివరాలు, సాగు భూమి, పంట



వివరాలు మరియు ఎరువుల అవసరాలను యాప్‌లో నమోదు చేసి, అందుకు అనుగుణంగా ఎరువుల విక్రయ ప్రక్రియ నిర్వహించబడుతుంది. దీనివల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, జిల్లాలో ఎరువుల అవసరాన్ని ముందుగానే అంచనా వేయడం మరియు సమర్థవంతంగా ప్రణాళిక రూపొందించడం సాధ్యమవుతుంది. అని మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ చెప్పడం జరిగింది. రైతులకు ఏమైనా తెలియకపోతే ఏఈఓ లను రైతులకు అందుబాటులో ఉంటారని చెప్పడం జరిగింది. నెల్లికుదురు మండలం ఫర్టిలైజర్స్ అసోసియేషన్స్ డీలర్లు ఏఈ లు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీలో దీక్షారంభం

**- ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్.అశోక్**

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షారంభ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్.అశోక్ అతిథిగా పాల్గొన్నారు.డిగ్రీ ప్రథమ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ దిశా నిర్దేశం చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను గౌరవించాలని, దివ్యాంగ విద్యార్థులు ఎక్కడ కనిపించినా వారికి చేయూతగా ఉండాలని, వారిలో ఆత్మస్థైర్యం నింపాలని సూచించారు.ప్రతి మహిళ వీరనారి చాకలి ఐలమ్మ వలె తెలంగాణ చరిత్రలో




నిలవాలని, సావిత్రిబాయి పూలే మార్గంలో సాగాలని, మదర్ థెరిసా మార్గంలో సేవాభావంలో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల నుండి మన రాష్ట్రానికి చెందిన ప్రజా నాయకుడు ఎస్.జైపాల్ రెడ్డి భారతదేశానికి గొప్ప రాజకీయవేత్తగా, ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీతగా చరిత్రలో నిలిచారని, వారి బాటలో జ్ఞానం వైపు నడవాలని సూచించారు.సైన్స్ రంగంలో ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ వలె తయారు కావాలని, నేటి తరమే రేపటి రాజకీయ రంగంలో మహిళా నేతలుగా గొప్ప స్థానంలో నిలవబోతున్నారని, రాజకీయాల్లో మహిళలు రాణించి మహిళా రాజ్యంలో అందరికీ హక్కులను పంచాలని కోరారు. చదువులో ప్రతి శాస్త్రంలో మహిళలు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ ఆధ్వర్యంలో సురక్షిత త్రాగునీటి ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం జాక్ కార్యదర్శి గర్ధాస్ విక్రమ్







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు ఇంద్రపాలనగరం గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకొని ఏర్పాటు చేసిన సురక్షిత త్రాగునీటి ఆర్వో ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం జాక్ రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి , వినయ్ పరిడా , ప్రితం స్వామీజీ , ప్రసాద్ , సేల్స్ ఆఫీసర్ సంబశివారెడ్డి, సాయిప్రసన్న, కోరమండల్ ప్రతినిధులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు వరికుప్పల స్వామి, కంబాలపల్లి సత్తయ్య, రేపాక పారిజాత యాదయ్య, వడ్లకొండ లక్ష్మి మల్లేశం, కప్పల మంగమ్మ రాజు, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, మాజీ ఏఎంసి డైరెక్టర్లు మందడి విద్యాసాగర్ రెడ్డి, సింగణబోయిన గణేష్, రాసవెంకటేశం, మాజీ సర్పంచ్ లు గర్ధాస్ కరుణాకర్, సింగణబోయిన దశరథ, రాజన్నగారి రమేష్, కాటపెల్లి సిద్దమ్మ యాదయ్య, ఈర్లపల్లి మల్లయ్య, చిన్నపాక శ్రీనివాస్, సింగణబోయిన జంగయ్య, మీర్ ఖాజా అలీ, మాజీ నీటి సంఘం చైర్మన్ రేపాక సత్తయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, డైరెక్టర్లు రాజన్నగారి అలివేలు మురళి, గర్ధాస్ వెంకటేష్, తవుటం బిక్షపతి, కొమ్మగోని సంజీవ, చిన్నపాక సురేష్, జిట్టబోయిన వెంకటేష్, కాటేపల్లి మహేష్, నీరుడు నరేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, గర్ధాస్ సాయి, మహేష్, గోల్లేపల్లి యాదయ్య, గోగికారి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ మాట్లాడుతూ దత్తత గ్రామంగా తీసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించిన కోరమండల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడి ఆయాకు ఘనమైన నివాళులు



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 01:** నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలోఅంగన్వాడి అయాకు ఘనమైననివాళులర్పించారు. ఆశాఖలో పనిచేసి మరణిస్తే పది లక్షల ఆర్దీక సహాయం చేసి ఆకుటుంబాలను ఆదుకోవాలి. అని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండలం లోని రావిరాల గ్రామానికి చెందిన బల్ల పూలమ్మమంగళవారం మరణించిన సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు మరియు సిఐటియు మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్ పాల్గొని జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం సైదులు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా చాలిచాలని వెతనంతో పనిచేసి జివనం కొనసాగించారు. తుది శ్వాస విడిచె వరకు కూడా తను చెస్తున్న వృతిని బాద్యత యుతంగా పని చెసిందని ప్రభుత్వం వారిని గుర్తించి కనీస వేతనం అమలు చెయాలని మరణించిన కుటుంబాలకు అర్దీకంగా అదుకోవాలని అకుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెశారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకులు విజయ, విరలక్మి ,సరస్వతీ, పద్మ ,సుభద్ర ,కరణ, రేణుక, వెంకటమ్మ, జమాల్బి, శ్రీ జ్యోతి ,మహతి, తదితర టీచర్స్ అయాలు అతిమ యాత్రలో పాల్గొని కన్నిటి వీడ్కోలు పలికారు.

# రామన్నపేట లేబర్ కార్యాలయంలో పెండింగ్ క్లైములను పూర్తి చేయాలి

**అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపం**

**ఈ నెల 10న పూర్తి చేయకపోతే సహాయ కార్మిక కార్యాలయాన్ని ముట్టడిస్తాం**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** గొరిగే సోములు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న క్లైములను వెంటనే పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు తమ సంక్షేమం కోసం ప్రభుత్వానికి చెల్లిస్తున్న సంక్షేమ నిధుల నుంచి అందాల్సిన పథకాల ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అనేక క్లైములు రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా కార్మికుల వివాహాలు, ప్రసూతి, ప్రమాదాలు, మరణాలు, విద్య తదితర సంక్షేమ పథకాలకు సంబంధించిన క్లైములు సకాలంలో పరిష్కరించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద భవన నిర్మాణ కార్మికులు తమకు రావాల్సిన ఆర్థిక సహాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైములను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే భవన నిర్మాణ కార్మికులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గొరిగే సోములు హెచ్చరించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడ్డ ప్రసాద్,నాయకులు గొరిగే మల్లేష్, నూకల సైదులు, తరీగొప్పుల వెంకట్ రెడ్డి, బక్కిని చెన్నయ్య,వల్లం నాగరాజు,వెంకట్ రావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయి

- మామునూరు 4వ బెటాలియన్ లో ఇంటర్-కంపెనీ స్పోర్ట్స్ మీట్
- ప్రారంభించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఎంతో దోహద పడతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మామునూరు 4వ బెటాలియన్ టీజీఎస్పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ కి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ గౌరవ వందనం స్వీకరించి క్రీడలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ సిబ్బంది మానసిక ఉల్లాసం కోసం స్పోర్ట్స్ ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలు ఒక రకమైన ధ్యానం లాంటివని,ఒత్తిడి తగ్గించి, ఆరోగ్యం,పనితీరు మెరుగుపరుస్తాయన్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ,అంకితభావం,ధైర్య సాహసాలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని,ఇలాంటి క్రమశిక్షణతో కూడిన క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు అంటే కేవలం గెలుపు ఓటములకు కావని క్రీడలో మన క్రమశిక్షణ సమయపాలన పట్టుదల,ఆత్మవిశ్వాసం,జట్టు స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయని సిబ్బందికి శరీరకృత్వంతో పాటు మానసిక ధైర్యం కూడా ఎంతో అవసరమన్నారు. తను చిన్న తనంలో ఈ క్రీడా మైదానంలో పోలీస్ వారిని చూసి స్ఫూర్తిగా తీసుకొని పోలీస్ కమిషనర్ గా రిటైర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేగా గెలుపొందన్నారు. పోలీసు కుటుంబంలో ఏలాంటి ఇబ్బందులు ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించుకోవాలని,ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావని ఎద్దేవ చేశారు. అనంతరం పోలీస్ అధికారులతో కలిసి బెటాలియన్ గ్రౌండ్ లో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఎన్వీ సత్య శ్రీనివాస్ రావు,అసిస్టెంట్ కమాండెంట్ రాజేందర్,బాలయ్య,డివిజన్ అధ్యక్షులు రాజ్ కుమార్,మాజీ కార్పొరేటర్ అరుణ విట్టల్,మాజీ డివిజన్ అధ్యక్షులు చింత ప్రకాష్, సీనియర్ నాయకులు బాబురావు,కొమురెల్లి యాదవ్, శివకుమార్,వాడేపల్లి ప్రకాష్,అరుణ,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గాజే వేణుగోపాల్, కన్వీనర్ ఫణి కుమార్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం&ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టి జి ఇ జేఏసీ వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయంవద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శ నిర్వహించారు. విద్రోహ దినం ను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు,రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరంగల్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గాజే వేణుగోపాల్,కన్వీనర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల,ఉపాధ్యాయ,పెన్షనర్ల సంఘు ల ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరంగల్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ పెన్షన్ విద్రోహ దినం మహాధర్నా ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 1 2004 నుంచి నియామకం అయిన ఉద్యోగ,ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానంను రద్దు చేయాలని,ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడి చిన్న బిన్నం అవుతున్నాయని,ఈ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అందకారంలో పడుతుందని,సిపిఎస్ ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత వారికి ఆసరా పెన్షన్ అంతకూడ పెన్షన్ రావడంలేదని,కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానం ను తొలగించి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలని వారు కోరారు. 2వ పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి,ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డి ఎ లను వెంటనే విడుదల చేయాలి,ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఎంప్లాయ్ హెల్త్ స్కీం ను సమర్థవంతంగా తక్షణమే అమలు చేయాలనీ,ప్రభుత్వం బకాయి బడిన బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. కన్వీనర్ ఫణికుమార్ మాట్లాడుతూ మన న్యాయమైన డిమాండ్లు ఉద్యోగుల ఆర్థిక,సామాజిక మరియు సేవా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వము తక్షణమే స్పందించి,వెంటనే చర్చలకు పిలిచి ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చూపాలని వారన్నారు. సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానం ను తొలగించి వెంటనే పాత పెన్షన్ విధానం అయిన ఓపిఎస్ ను అమలు చేయాలని అదేవిదంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనిచో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ పెన్షన్ విద్రోహ దిన ధర్నాలో కార్యక్రమం లో టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం,టీజీవో కార్యదర్శి రాజేష్ రెడ్డి,వివిధ సంఘాల నాయకులు డి టి ఎఫ్ జిల్లా అధ్యక్ష లు గోవిందరావు,యుటిఎఫ్ తాటికాయల కుమార్,సృజన్ ప్రసాద్,టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్,టీఎన్జీవోస్ యూనియన్ సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య కార్యదర్శి భాను ప్రసాద్ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యుగేందర్,రిటైర్డ్ పెన్షనర్స్ అధ్యక్షులు సాంబయ్య,రిటైర్డ్ మార్కెట్ ఉద్యోగుల అధ్యక్షులు నాగపురి సారయ్య,అల్ పెన్షన్ సంఘ నాయకులు జక్కం దామోదర్,పాకాల చంద్రశేఖర్,టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్,వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్ కార్యదర్శి రవికుమార్,రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు నిజాముద్దీన్,సిపిఎస్ ఉద్యోగుల సంఘ నాయకులు ఉదయ్,పవిత్ర,విమల,రాజకుమార్,అశోక్,గణేష్,చిరం జీ వి , స ం ఏ ం స జిత్ర,నాగేశ్వరరావు,గంగాధర్,మధుసూదన్,రమేష్,సందీ వ్ , న త్య నా రా య ం ణ , య గా ద గి రి , వి వి ధ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల,కార్మిక సంఘాల ప్రతినిధులు నాయకులు జిల్లా లోని అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన నేతలను వెంటనే విడుదల చేయాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాలు జరిపిన దాడికి నిరసనగా నల్గొండలో ప్రజా స్వామ్యబద్ధంగా నిరసన తెలియజేయడానికి వెళ్లిన రామన్నపేట మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య ను అక్రమంగా అరెస్టు చేసి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని నిరసిస్తూ ఈరోజు రామన్నపేట సుభాష్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీది సిగ్గుచేటు చర్య అని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ఇలాంటి పిరికిపంద చర్యకు పూనుకున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం కాదు, దమ్ముంటే ప్రజల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు బీజేపీ ప్రజాక్షేత్రంలో ఉంటూ నిరంతరం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే ఇంతకు మించిన ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే రోజు త్వరలోనే వస్తుందని, అరెస్ట్ చేసిన బీజేపీ కార్యకర్తలను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, కార్యదర్శి బాత్క నరేష్, సీనియర్ నాయకులు జల్ల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, దోగుపర్తి సుభాష్, అప్పం లక్ష్మీనరసయ్య, మచ్చ మహేష్, పిండం శీను, నూతల సురేష్, బాత్క సైదులు, వావిళ్ళ సంతోష్, అప్పం తిరుమలయ్య, సింగనబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో సిపిఎస్ ఉద్యోగుల నిరసన



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిపిఎస్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తీకరించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించేంత వరకు ఉద్యోగుల పోరాటం ఆగదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.సునీత, ఎం.అనిత, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, ఎం.కరుణాకర్ రెడ్డి, ఫయాజ్, షరీఫ్, బసవయ్య, శ్రీదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ద

# సార్ ఫామ్స్ 9వ తేదీ వరకు బిఎల్ఓలకు అందజేయండి: పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** రామన్నపేట మండలం విజ్ఞాన వర్ధిని ఐటీఐ నందు ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నోటీసు వచ్చిన వారికి రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నింపి అందులో ఇవ్వబడిన ఏదైనా గుర్తింపుకు సంబంధించిన జిరాక్స్ కాపీని జత చేసి ఈ నెల 9వ తేదీ వరకు బి ఎల్ ఓ లకు అందజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, మహమ్మద్ కరీం, ఎండి మన్నాన్, అక్కనేపల్లి జయకృష్ణ, తావ సంతోష్, ఎం.కె.రాహుల్, నంగునూరు విజయ్, బి ఎల్ ఓ లు కవిత, పుష్ప పాల్గొన్నారు.

# రూ.14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - ఫీజు బకాయిల జాప్యంతో విద్యార్థుల చదువులకు ఆటంకం: బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్01:** తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ. 14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ డిమాండ్ చేశాయి. ఈ మేరకు షాద్‌నగర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. బకాయిల జాప్యం కారణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, పేద విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతోందని నాయకులు తెలిపారు. పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఫీజుల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయకుండా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని కోరారు.

# అల్పాహార వితరణ రోగులకు పండ్ల పంపిణీ

- ఘనంగా లయన్ పద్మం యాదగిరి జన్మదిన వేడుకలు
- తొర్రూర్ నిర్మల ఆస్పత్రిలో రోగులకు పండ్ల అందజేత
- పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 1:** జన్మదినం వంటి ప్రత్యేక సందర్భాలలో ఆడంబరాలకు పోకుండా పేదలకు సేవ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ వనం మోహన్ అధ్యక్షతన పూర్వ అధ్యక్షుడు లయన్ పద్మం యాదగిరి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు.మొదటగా పేదలకు, బాటసారులకు ఘనంగా అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్థానిక నిర్మల హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.సమాజ సేవే ప్రధాన లక్ష్యంగా తమ క్లబ్ పనిచేస్తోందని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కందకట్ల సోమశేఖర్, కార్యదర్శి లయన్ పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారి లయన్ దొడ్డ సిద్ధూ, ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ తల్లాడి హీరాధర్, ఉపాధ్యక్షులు లయన్ రాగి శ్రీనివాస చారి, లయన్ బుదారపు పద్మ, జాయింట్ సెక్రటరీ లయన్ కందకట్ల సులోచన, సహాయ కోశాధికారి లయన్ పద్మం అనురాధతో పాటు సభ్యులు లయన్ ఆడెపు స్వామి, బీజ్జల సోమయ్య, మార్గం హరిప్రసాద్, ఎనగందుల మురళి, కోట వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఉదయశ్రీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ అక్రమ వసూళు

## • ఇచ్చుకో పుచ్చుకో పద్ధతిన ప్రజలను దగా చేస్తున్నారు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినే భాస్కర్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...రేవంత్ రెడ్డికి కేసీఆర్ భయం పట్టుకుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్రారంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది.రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ,పథకాల మీద రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది.కాళేశ్వరం ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పంటలను ఎండబెడుతుంది.రైతులను గోస పెడుతుంది.యూరియా అప్ ద్వారా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన ప్రజా క్షేత్రంలో పోరాడుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వశీలో ఇచ్చుకో పుచ్చుకో పద్ధతిన అక్రమాలు చేస్తున్నారు.ప్రభుత్వ మాటలకు చేసే పనులకు పొంతనలేదని,ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుంటే అసహనంతో నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ డైవర్ట్ రాజకీయం చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో అలవి కానీ హామీలు ఇచ్చి,అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ప్రతి హామీ నెరవేరుస్తాం అని బాండ్ పేపర్లు రాసి ఇచ్చి 1000 రోజులు అయిన కూడా హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,కేసీఆర్ ను రాజీనామా చేయమనడం ద్వారా రేవంత్ రెడ్డికి ఉన్న అభద్రత భావాన్ని వ్యక్తం చేస్తున్నారని,ప్రతి నిమిషం కేసీఆర్ గురించి ఆలోచిస్తూ రేవంత్ రెడ్డి బయపడుతున్నారని,మీ ప్రభుత్వ వైఫల్యం మీద క్షేత్ర స్థాయిలో పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు దిశా నిర్దేశం మేరకే పార్టీ నాయకులు పని చేస్తున్నారని,ఆరు గ్యారంటీల పేరుతో మహిళలను, యువత,నిరుద్యోగ,రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,కేసీఆర్ మొదలు పెట్టిన రైతు బీమా ఎందుకు ఆగింది..? రైతు పక్షపాతి కేసీఆర్,ఈ కారణంతోనైన రైతు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతు బీమా పథకం ద్వారా 5 లక్షల రూపాయలు అందిస్తే ఆగస్టు 13న ముగిసిన ప్రీమియం రెన్యువల్ చేయకుండా కేసీఆర్ కి పేరు వస్తుంది అని రైతు బీమా పథకాన్ని ఆపాలనే కుట్ర రేవంత్ రెడ్డిచేస్తున్నాడని,కళ్యాణలక్ష్మి పథకం ఆపడానికి కుట్ర చేస్తుంది ఎవరు..? తులం బంగారం ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పలేక కల్యాణలక్ష్మి పథకం తొలగించాలని కుట్ర తో ప్రభుత్వమే కొంత మంది ద్వారా కోర్టులను ఆశ్రయిస్తున్నారని అన్నారు.కాళేశ్వరం ద్వారా కేసీఆర్ సమయానికి నీళ్లు ఇచ్చి ఈ తెలంగాణను సస్యశ్యామలం చేశారు,కానీ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెడుతుంది అన్నారు.ఈ సమయానికి మత్తల్లు దూకాల్సిన చెరువులు నీళ్ళు లేక వెల వెల బోతున్నాయి,నీళ్ళతో నిండుగా ఉండాల్సిన కాలువలు నీళ్ళు లేకుండా ఉన్నాయి.సకాలంలో ఇవ్వాల్సిన యూరియా ఇవ్వకుండా అప్ తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ అప్ ద్వారా రైతులు ఒక మండలం నుండి మరొక మండలం కి వెళ్లాల్సిన దుస్థితి వచ్చింది అని మండిపడ్డారు..ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతోంది.ఇచ్చుకో పుచ్చుకో పద్ధతిన ప్రజలను దగా చేస్తున్నారు.రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు.పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన అనుమతులు,శంకుస్థాపన చేసిన పనులకే ప్రారంభోత్సవాలు చేయడం తప్ప ఈ మూడు సంవత్సరాలలో పరకాల నియోజకవర్గ అభివృధి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చేసింది శూన్యం అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలు,రైతులు,మహిళలు నిరుద్యోగులు,యువత పక్షాన ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని అన్నారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై అక్రమ ఎఫ్ఐఆర్

## బీజేపీ కక్ష పూరిత రాజకీయాలకు నిదర్శనం

## రాహుల్ గాంధీ పై ఎఫ్ ఐ ఆర్ అంటే రేపు ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై ఎఫ్ఐఆర్

## అక్రమ ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి






**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** హల్ద్వానీలో శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన బీజేపీ,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు.ఒక దళితుడు కూర్చున్న చోటును శుద్ధి చేస్తామనే నీచమైన బీజేపీ మనస్తత్వానికి వ్యతిరేకంగా నిలబడి,న్యాయం కోసం గొంతెత్తిన మన నాయకులు రాహుల్ గాంధీ గొంతు నొక్కాలని చూస్తున్న బీజేపీ కుట్రను తిప్పికొట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు.అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ ఎఫ్ ఐ ఆర్ ను ఖండిస్తూ,ఉత్తరాఖండ్ లో బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ నుండి నిరసన ప్రదర్శన చేస్తూ ర్యాలీగా వెళ్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో గాంధీభవన్ ఎదురుగా శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ...కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హల్ద్వానీలో ఒక బహిరంగ సభలో పాల్గొన్నారు.ఆయన కూర్చున్న ప్రదేశాన్ని బీజేపీ-ఆర్ఎస్ఎస్ నాయకులు గంగాజలంతో శుద్ధి చేశారు.ఇది సిగ్గుమాలిన చర్య! ఒక దళితుడు కూర్చుంటే ఆ ప్రదేశం అపవిత్రం అవుతుందా?ఇదేనా మీ హిందుత్వం? ఇదేనా మీ సంస్కారం? ఇది ఖర్గేని అవమానించడం కాదు,భారత రాజ్యాంగాన్ని,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని అవమానించడం అని దీనిని మా నాయకుడు రాహుల్ గాంధీ ధైర్యంగా ప్రశ్నించారు.నిందితులపై చర్య తీసుకోండి అని డిమాండ్ చేశారు.మరి ఉత్తరాఖండ్ లోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది? నిందితులపై చర్య తీసుకోకుండా, న్యాయం కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ పైనే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇది ప్రజాస్వామ్యమా? ఇది నియంతృత్వం కాదా? అని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ కులగణన జరగాలని అడిగినప్పుడు కేసు, మా మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అడిగినప్పుడు కేసు,ఈ దేశ సంపదను దోచుకుంటున్న అదానీ గురించి ప్రశ్నించినప్పుడు కేసు!ఎందుకు? ఎందుకంటే ఆయన భయపడడు! ఆయన ఈ దేశ రాజ్యాంగం కోసం,మన ఆత్మగౌరవం కోసం నిక్కచ్చిగా నిలబడుతున్నాడని ఆయనంటే భయం అంటూ,ఈరోజు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ అంటే,రేపు మనందరిపై ఎఫ్ఐఆర్ మనం భయపడాలని బీజేపీ అనుకుంటోంది.కానీ మనము భయపడం మనం మహిళా కాంగ్రెస్ ఇందిరాగాంధీ వారసులం పోరాడుతానే ఉంటాం అన్నారు.రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి మరియు హల్ద్వానీలో శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన బీజేపీ,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు.ఈ నిరసన ఇక్కడితో ఆగదు! ఇది ఆరంభం మాత్రమే!మా నాయకుడు రాహుల్ గాంధీ మాకు ఒకటే మాట చెప్పారు - "డరో మత్ - భయపడకు!" అని!అవును,మేము భయపడము! ఈ రాజ్యాంగం కోసం,ఈ దళితుల కోసం,మా మహిళల ఆత్మగౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రామంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో సెప్టెంబర్ 12న లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - తొర్రూర్ ఎస్సై మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 1:** చిన్న చిన్న కేసుల పరిష్కారానికి 'లోక్ అదాలత్' ఒక సువర్ణావకాశమని తొర్రూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) మహేందర్ రెడ్డి తెలిపారు. ఈనెల సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.**కేసుల పరిష్కారానికి ముఖ్యాంశాలు:** సమయం, డబ్బు ఆదా: కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, ఎలాంటి ఖర్చు లేకుండా త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవచ్చు. సామరస్యపూర్వక రాజీ: ఇరువర్గాల అంగీకారంతో చిన్న చిన్న క్రిమినల్, సివిల్ వివాదాలను రాజీ మార్గంలో ముగించుకునే అవకాశం ఉంటుంది. శాశ్వత పరిష్కారం: లోక్ అదాలత్ ద్వారా లభించే తీర్పుతో ఇరువర్గాల మధ్య శత్రుత్వాలు తొలగి మైత్రి నెలకొంటుంది. చిన్న చిన్న వివాదాలు ఉన్నవారు, కేసులను ముగించుకోవాలనుకునే సంబంధిత వ్యక్తులు పూర్తి వివరాల కోసం వెంటనే తొర్రూర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై మహేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మూడు సినిమాలతో
# మమిత బైజు హ్యాట్రిక్



'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బె÷-లతెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.


# నవంబర్ 27న మైసా విడుదల
## రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.




# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్
## లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్ లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.






## కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.



# మారెమ్మ ట్రైలర్ విడుదల

మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు. అయితే 'మారెమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది.

## ఆ చీరకట్టు నా కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' నిర్ణయం: అల్లు అర్జున్



'పుష్ప' చిత్రంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమాలో ఆయన నటన, మేనరిజమ్స్ ఎంతగా ఆకట్టుకున్నాయో, తిరుపతి గంగమ్మ జాతర నేపథ్యంలో వచ్చే సీక్వెన్స్‌లో ఆయన ధరించిన స్త్రీ వేషధారణ కూడా అంతే సంచలనం సృష్టించింది. తాజాగా ప్రతిష్ఠాత్మక 'ఫోర్బ్స్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై స్థానం సంపాదించిన అల్లు అర్జున్, ఈ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆ ఐకానిక్ లుక్ వెనుక ఉన్న శ్రమను, తన ఆలోచనలను పంచుకున్నారు.

ఈ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. "ఒక కమర్షియల్ మాస్ హీరో ఇలాంటి డీ గ్లామరైజ్డ్, మహిళా తరహా గెటప్‌లో కనిపించడానికి సాధారణంగా ఇష్టపడరు. కానీ, ఒక నటుడిగా నా కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం చూపించాలనుకున్నాను. నా మొత్తం కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' (ధైర్యంతో కూడిన) నిర్ణయం ఏదైనా ఉందంటే అది 'పుష్ప'లో చీరకట్టుకుని, స్త్రీ వేషధారణ వేయడమే" అని స్పష్టం చేశారు.